నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16





రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా ఆదివారం మణికొండలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మంత్రి హరీశ్‌రావు హాజరై ప్రసంగించారు. ప్రకాశ్‌గౌడ్‌ను ఆశీర్వదించాలని కోరారు.






# మాట మార్చినోడు మనకవసరమా?

## కౌలు రైతుకే రైతుబంధట.. ఇక పట్టాదారు ఆగమేనా?

- అప్పుడే ఇచ్చిన హామీపై నాలిక మడితేసిన రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ హామీలన్నీ బూటకమేనని తేలిపోయింది
- రైతుకు.. కౌలుదారుకు పంచాయితీ పెట్టే యత్నం
- వ్యవసాయాన్ని నాశనం చేసేలా కాంగ్రెస్ ప్రకటనలు
- ఆరు గ్యారెంటీల్లో ఒకదానికి అప్పుడే మంగళం

## భగ్గుమంటున్న అన్నదాతలు


లోపలి పేజీల్లో..




కాంగ్రెస్ హామీలన్నీ బూటకమేనని తేలిపోయింది. ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కాలని, అధికార దాహంతో అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక్కొక్కటిగా మాట మారుస్తున్నారు. రైతుబంధు పథకాన్ని విభజిస్తాం..., ధరణిని తీసేసి మళ్లీ వీఆర్వోలను పెడుతాం..., కౌలుదారు చట్టం పెట్టి.. రైతుకు డబ్బులు ఇవ్వకుండా కౌలుదారుకే ఇస్తామని పూటకో మాటమారుస్తున్న రేవంత్ రెడ్డి తీరుపై రైతులు మండిపడుతున్నారు. ఇగ రైతులు చిప్పపట్టుకొని తిరగాల్సిన పరిస్థితి రావడం ఖాయమని.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అప్పుడే ఒకదానిపై చేతులెత్తేయగా.. మిగతా వాటి పరిస్థితి ఏమిటోనని ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి రైతులచే వ్యవసాయం మాన్పించేలా కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలపై రైతులు భగ్గుమంటున్నారు.



# మల్లన్న గెలుపు ఖాయం

- విజయవంతమైన మహిళా గర్జన ర్యాలీ
- దండులా కదిలివచ్చిన 10వేల మంది మహిళలు
- గులాబీ మయమైన బోడుప్పల్
- 100 సీట్లు సాధిస్తామన్న మంత్రి మల్లారెడ్డి


14


బోడుప్పల్, నవంబర్ 26 : మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి బోడుప్పల్‌లో 10 వేల మంది మహిళలతో ఆదివారం నిర్వహించిన మహిళా గర్జన ర్యాలీ విజయవంతమైంది. దారులన్నీ గులాబీమయమయ్యాయి. రానున్న ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామని, హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని మంత్రి మల్లారెడ్డి ధీమావ్యక్తం చేశారు. ర్యాలీకి తరలివచ్చిన మహిళలను చూస్తుంటే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమనిపిస్తుందని చెప్పారు.